# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 472 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.24.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## హైదరాబాట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ పోలీసింగ్



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైద్రాబాద్ లో ట్రాఫిక్ నియంత్రణ కోసం సీఎం రేవంత్ రెడ్డి డ్రోన్ పోలీసింగ్ విధానాన్ని ఆదేశించారు. అత్యంత రద్దీ ఉన్న ప్రాంతాల్లో డ్రోన్లను ఉపయోగించి వాహనదారులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని, వెంటనే డ్రోన్లను కొనుగోలు చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ విభాగానికి సూచించారు. ఇది అమలులో వస్తే దేశంలోనే పోలీసింగ్ వ్యవస్థ కోసం డ్రోన్లను ఉపయోగించనున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవనుంది.

## మేడారంలో అమ్మవార్లకు ఎత్తు బంగారం సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి!

**ములుగు జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్23**

రెండేళ్ల ఒక్కసారి జరిగే మహా జాతరతో పాటు.. ఏడాది పొడుగునా మేడారంలో వనదేవతలైన సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకునేం దుకు అనుగుణంగా మేడారం అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి, మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో మేడారం చేరుకున్నారు.

సీఎంతో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, రావడంతో వారికీ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, వడ్లూరి లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్ స్వాగతం పలికారు.

అనంతరం 12:40 గంట లకు గిరిజన పూజారులు గిరిజన సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి ముఖ్యమంత్రి, మంత్రులు గద్దెల ప్రాంతానికి తీసుకు పోయారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చిరే సారా సమర్పించారు. దీంతో పాటు తన ఎత్తు బంగారం



అమ్మవార్లకు సమర్పించారు.

ఈ సందర్భంగా పూజారుల తో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా చేపట్ట వలసిన పనుల పై గద్దెల ప్రాంగణం పునరుద్ధరణ విషయం పై చర్చించారు.

## మేడారం మహోత్సవానికి నూతనోత్సాహం



**ములుగు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

సమ్మక్క - సారలమ్మ జాతర వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ, తరతరాలకు నిలిచేలా శాశ్వత అభివృద్ధి పనుల శంకుస్థాపనతో పాటు అమ్మవార్ల గద్దెల ప్రాంగణ డిజైన్‌లను పరిశీలించేందుకు ములుగు జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రిని సాదరంగా ఆహ్వానించిన మంత్రులు సీతక్క, కొండ సురేఖ రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికారు.

## నాలుగు రోజుల్లోనే నోటిఫికేషన్

**స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారుకు కలెక్టర్ల ముమ్మర కసరత్తు**

**నేడు సర్కారుకు సీల్డ్ కవర్‌లో అందజేత.**

**పరిశీలించి జీవో ఇవ్వనున్న ప్రభుత్వం.. ఆ తర్వాత నోటిఫికేషన్!**

**రిజర్వేషన్లకు 6 రకాల నివేదికలిచ్చిన కమిషన్.**

**దాని ప్రకారమే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు**

**హైదరాబాద్, నివాస్ న్యూస్ ప్టెంబరు 23**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు రోజుల్లోనే నోటిఫికేషన్ విడుదల చేయనుందా? నేటి (మంగళవారం) సాయంత్రానికే రిజర్వేషన్లు ఖరారు కానున్నాయా? అంటే విశ్వసనీయ వర్గాలు అవుననే అంటున్నాయి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఇప్పటికే మొదలైన రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ మంగళవారం సాయంత్రానికి పూర్తి కానున్నట్లు తెలిసింది. ఆ వివరాలన్నీ ప్రభుత్వానికి సీల్డ్ కవర్లో అందనున్నాయి. వాటిని పరిశీలించిన అన ంతరం నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు జిల్లాల కలెక్టర్లకు తెలిపాయి. రిజర్వేషన్ల ఖరారు పూర్తయిన తర్వాత.. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్తున్నామని తెలిపేలా సర్కారు ప్రత్యేక ఉత్తర్వులు విడుదల చేయనుంది. ఆ తర్వాత నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సమాచారం. కాగా, ఈ నెల 30లోగా స్థానిక ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో ఆమోదించి, పంపిన బిల్లులపై కేంద్రం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అందుకే ఎన్నికల నిర్వహణ ఆలస్యమైందని, తాజాగా ప్రత్యేక జీవోతో ఎన్నికలకు వెళ్తున్నామని, అందుకు కొంత సమయం కావాలంటూ ప్రభుత్వం హైకోర్టును కోరనున్నట్లు తెలిసింది. మరోవైపు స్థానిక ఎన్నికల అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక సమావేశం నిర్వహించనున్నట్లు




సమాచారం.

కమిషన్ నివేదిక ప్రకారమే రిజర్వేషన్లు

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. గ్రామాల్లో వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్‌పర్సన్.. ఇలా 6 ర కాల నివేదికలను కమిషన్ తయారు చేసింది. ఆయా పదవుల్లో బీసీలకు కేటాయించాల్సిన రిజర్వేషన్ల వివరాలను పేర్కొంది. గ్రామాల్లో వార్డు సభ్యులు, సర్పంచ్‌లకు ఎంత మేర రిజర్వేషన్ కేటాయించాలి? వార్డుల్లో ఎంతమంది బీసీలు ఉన్నారు? ఒకవేళ బీసీలకు సర్పంచ్ పోస్టును ఇవ్వాలంటే గ్రామం మొత్తం మీద బీసీలు ఎందరు ఉన్నారనే అంశాలను పరిగణనలోకి తీసుకుంది. మండల స్థాయి పోస్టులైన ఎంపీటీసీ, ఎంపీపీలకూ ఇదే విధానాన్ని వర్తింపజేయనున్నారు. ఇక జడ్పీటీసీ సభ్యులు, జడ్పీ చైర్మన్‌ల అంశంలోనూ రాష్ట్రస్థాయిలో ఉన్న వివరాలను పరిగణనలోకి తీసుకుంది. దీని ప్రకారమే ప్రస్తుతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. ఎస్సీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం, బీసీలకు 2024 కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్లను కేటాయించనున్నారు. (మిగతా 3 లో)

## ఢిల్లీలో 71వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా అవార్డుల ప్రదానం జాతీయ ఉత్తమ నటులు షారూఖ్ ఖాన్ (జవాన్), విక్రాంత్ (12th ఫెయిల్) జాతీయ ఉత్తమ నటిగా రాణి ముఖర్జీ జాతీయ ఉత్తమ చిత్రంగా 12th ఫెయిల్ సినిమా (హిందీ) ఇటీవల ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికైన బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి బెస్ట్ యాక్షన్ డైరెక్షన్, స్టంట్ కొరియోగ్రఫీ హనుమాన్ సినిమా

## 3 బిల్లులకు అసెంబ్లీ ఆమోదం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : రాష్ట్ర శాసనసభలో మంగళవారం ప్రభుత్వం మూడు బిల్లులకు ఆమోదం తెలిపింది. ఎపి షెడ్యూల్డ్ క్యాస్ట్ (సబ్ క్లాసిఫికేషన్ బిల్లు-2025)ను సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ప్రవేశపెట్టారు. సభ ఆమోదం తెలిపింది. ఎపి పంచాయతీరాజ్ అమెండ్‌మెంట్ బిల్లు-2025ను డిప్యూటీ సిఎం తరపున పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రవేశపెట్టారు. భారతీయ నాగరిక సురక్షా సంహిత-2023 సవరణ బిల్లును న్యాయశాఖ మంత్రి ఫరూఖ్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ మూడు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.













## శామీర్ పేట మండలంలోని ఆలియాబాదు అంగన్ వాడీ సెంటరును అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. చిన్నారులకు పరిశుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని, ఆట పాటలతో చదువు నేర్పించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా తెలిపారు. పోషన్ భీ పడాయి భీ ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం శామీర్ పేట మండలంలోని ఆలియాబాదు అంగన్ వాడీ సెంటరును అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్నారులతో ముచ్చటిస్తూ వారి ఆట పాటలను చూస్తూ సంతోషం వ్యక్తం చేసారు. వంట సామాగ్రిని పరిశీలించి, అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ శారద, అంగన్ వాడీ టీచర్ చిన్నారులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హౌజ్ కీపింగ్ వారి ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ వేడుకలు...





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. "బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక. ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదు, మహిళల సాధికారతకు, సమాజంలో వారి పాత్రకు ప్రతీక". బతుకమ్మ ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు సూచిక. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా యంత్రాంగం తరపున మంగళవారం జిల్లా పంచాయతీరాజ్, ఉద్యానవన, తూనికలు కొలతలు, కార్మిక శాఖలతోపాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హౌజ్ కీపింగ్ వారి ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి స్ఫురించేలా బతుకమ్మల అలంకరణ, పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, జిల్లా ఎంప్లాయిమెంట్ అఫీసర్ రాధిక, కలెక్టరేట్ మహిళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో రోజు ఏపీ అసెంబ్లీ సమావేశాలు.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

వైద్యారోగ్యంపై చర్చ, సమాధానం ఇవ్వనున్న సీఎం చంద్రబాబు. పలు బిల్లులకు ఆమోదం తెలపనున్న ఏపీ అసెంబ్లీ. పొగాకు, మిరప, మామిడి పంటకు మద్దతు ధరపై చర్చ. మండలిలో వార్షిక నివేదికలు సమర్పించనున్న మంత్రులు. మండలిలో పరిశ్రమలు, పెట్టుబడులు, విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై చర్చ. అబ్కారీ సవరణ బిల్లు ప్రతిపాదించనున్న మంత్రి కొల్లు రవీంద్ర.

## జూనియర్ కట్టింగ్ బాల్ పోటీలో సత్తా చాటిన విద్యార్థులు.

### రాష్ట్ర అధ్యక్షులు బి గోపాలం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ. తెలంగాణ రాష్ట్రం షూటింగ్ బాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో జరుగుతున్న 44వ జూనియర్ షూటింగ్ బాల్ బాల బాల బాలికల పోటీలలో, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో పాల్గొన్న నారాయణపేట జిల్లా బాలికలు పాల్గొని ఆసిఫాబాద్ జిల్లా, మహబూబాబ్ బాద్ జిల్లా, నిజామాబాద్ జిల్లా, రంగారెడ్డి జిల్లాలపై గెలిచి పూల్ బి.విన్నర్ గా నిలిచారు. అలాగే మహబూబ్నగర్ జిల్లా బాలికలు ములుగు జిల్లా, కామారెడ్డి జిల్లా, నాగర్ కర్నూల్ జిల్లా, మంచిర్యాల జిల్లా, నిజాంబాద్ జిల్లాలతో ఆడి పూల్ ఏ లో విన్నర్స్ గా నిలిచారు అని, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం సంతోషాన్ని వ్యక్తపరుస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, కోచ్, పీఈటీలు ఆర్. స్వప్న, దివ్య, నారాయణపేట స్వప్న, శ్రీజ, ప్రవీణ, కళ్యాణి, స్రవంతి లను అభినందించారు.

## రాష్ట్ర మంత్రి.వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు.మక్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం సమావేశం.

### కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏ రవికుమార్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఎ రవికుమార్ / సీనియర్ నాయకుడు కట్ట సురేష్ కుమార్ గుప్తా తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మక్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గంలో దాదాపు 300 వరకు ఇందిరమ్మ ఇండ్లను మైనార్టీలకు కేటాయించామని అన్నారు. మైనార్టీ కార్పొరేషన్ సహకారంతో దాదాపు 500 మందికి పైగా ఉచిత కుట్టుమిషన్లను పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గ చరిత్రలోనే తొలిసారిగా మైనార్టీ వ్యక్తికి మార్కెట్ చైర్మన్ పదవిని మంత్రి వాకిటి శ్రీహరి కట్టబెట్టారని గుర్తు చేశారు. మార్కెట్ డైరెక్టర్ లలోనూ మైనార్టీలకు సముచిత స్థానం కల్పించామని అన్నారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చిన మైనార్టీలకు సంబంధించిన రెండు కొత్త పథకాలు.. ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన కింద ఒంటరి మహిళలు, వితంతులకు 50 వేలు, మరో పథకం రేవంతన్న కా సహారా కింద వెనుకబడిన మైనారిటీ వర్గాలకు లక్ష గ్రాంట్ తో మోపెడ్లను అందజేస్తుందని, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, మైనారిటీలందరూ ఎల్లప్పుడూ కాంగ్రెస్ వైపే ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో మైనారిటీ నేతలు మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్ ,శాలం, నేతలు అబ్దుల్ రెహ్మాన్, నూరుద్దీన్, శంషుద్దీన్, అస్మోద్దీన్, సాధిక్, గిర్ని మహమ్మద్, అఫ్రోజ్, రంజాన్ , సర్ఫరాజ్ , హైమత్ ఖాన్ , మాజీ వార్డ్ మెంబర్స్ జమీర్ ,నిసర్ పెయింటర్, మంజూరు ఇలాహి ,ఇబ్రహీం, నూర్ పాషా చిట్యాల రహమద్ పాషా , నాసర్ ,పీర్ పాషా, జావీద్ ,బురాన్ గడ్డ ఇబ్రహీం నాయకులు పాల్గొన్నారు

## అమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

-18వ ఏట దుర్గమాతను నెలకొల్పడం ఎంతో అదృష్టం

-నీలం మధు ముదిరాజ్





**పటాన్ చేరు: సెప్టెంబర్ 23 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి చిట్కుల్ గ్రామంలోని తన ఇంటి ఆవరణలో గత 18సంవత్సరాల నుండి నెలకొల్పుతున్న దుర్గమాత సన్నిధిలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరన్నవరాత్రులను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం సంతోషకరమన్నారు. లోక శాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారని తెలిపారు. అమ్మలగన్నయమ్మ దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో పరిఢవిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

## బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్





పటాన్ చేరు: సెప్టెంబర్ 23 (నివాస్ న్యూస్ ప్రతినిధి)పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఈనెల 29వ తేదీ సోమవారం సాయంత్రం నిర్వహించబోయే సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సాకి చెరువు కట్టపై బతుకమ్మ పండగ ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రతి సంవత్సరంలాగానే ఈసారి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలతోపాటు.. ప్రముఖ జానపద సినీ గేయ కళాకారులచే సంస్కృతిక విభావరి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. బతుకమ్మ ఘాటు వద్ద మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిహెచ్ఎంసి సిబ్బందితోపాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యుత్ దీపాలు, తాగునీరు, అత్యవసర వైద్య సిబ్బందితో పాటు పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ పండుగను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, డి ఈ కృష్ణవేణి, ఏ ఈ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ చేయుచున్న కోర్ర యామిని బాయి నారాయణ సింగ్ దంపతుల కు సన్మాన కార్యక్రమం

### లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్





**హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 23 న్యూస్**

హనుమకొండ జిల్లా బాలసముద్రం కమ్యూనిటీ హాల్ లో ఉద్యోగ విరమణ పొందిన పోరిక యామిని బాయి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గా ల్యాదేల్ల హరిజనవాడ స్కూల్ లో సెప్టెంబర్ లో ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా యామిని బాయి 1989లో వెంకటాపూర్ మండలం ఆనందపరులో నియమితులై అక్కడి నుండి ప్రారంభమైన మీ ఉద్యోగ ప్రస్థానం నేటి వరకు నిరాఘటనముగా సాగిస్తూ ఎన్నో వృత్తి పరమైన కార్యక్రమంల నిరంతరంగా కొనసాగించారు అక్కడి నుండి కోడిశెలకుంట అక్కడి నుండి యుపిఎస్ జగ్గన్నపేటకు డిప్టేషన్ పై వెళ్లి ఆరు ఏడు తరగతుల విద్యార్థులకు హిందీ బోధించి వారికి విజ్ఞానవంతులు చేసి అక్కడి నుండి ములుగు వీవర్స్ కాలనీకి బదిలీపై వెళ్లి తర్వాత రెగ్యులర్ స్కేల్ పొంది మాధవరావు పల్లెకు వెళ్లి అక్కడి పాఠశాలలో మీ విద్యా బోధనతో విద్యార్థులకు తీర్చిదిద్దిన విధానం అభినందనం కదా సిపిఎస్ గర్ల్స్ ములుగు కు వెళ్లి అక్కడ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా ఎంతో కృషిచేసి విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచుటకై కృషిచేసిన యామిని బాయి అక్కడి నుండి ఎల్ ఎఫ్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గా పొంది జీవంతరావు పల్లి కి వెళ్లి అక్కడ ఎంతో కృషిచేసి అక్కడ అదనపు గదిని ఏర్పాటుకు కృషిచేసి ఉన్నత విద్యాభాషణమునకై బీఈడీ పూర్తి చేశారు అక్కడి నుండి పి ఎస్ కటాక్షపు బదిలీపై వెళ్లి అనతి కాలంలోనే ఇంద్రానగర్ అటు నుండి ల్యాదేల పాఠశాలకు వచ్చి అక్కడ తరగతులు గదులు లేనందున కృషిచేసిన యామిని బాయి అదనపు గదులు ప్రహరీ గోడను నిర్మింప చేశారు మీరు చేసిన కృషికి మెచ్చి 2014లో దళిత గిరిజన సావిత్రిబాయి పూలే అవార్డు రావడం జరిగింది అంతేకాదు విద్యాశాఖ మీ కృషికి మెచ్చి జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయ పురస్కార గ్రహీత రావడం పాఠశాలకు గర్వకారణం మీ ఉద్యోగ జీవితమున ఎందరో పేద విద్యార్థుల విద్యాబాలషమునకు మీరు చేసిన ఆర్థిక సహాయము ఎన్నడు మరువలేని విషయం 33 సంవత్సరాలు విద్యార్థులకు ఎనలేని సేవలు అందించిన మీ పదవీ విరమణ పొందిన సందర్భంగా బంధుమిత్రులు కలిసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో డాక్టర్ గౌతమి రామ్ లాల్ , శారద ప్రేమ్ సింగ్, సున్నిధి విక్రమ్ , కోర్ర భారతీ ధరమ్ సింగ్, కోర్ర వసంత, రిటైర్డ్ హెడ్మాస్టర్ లావుడియా శారద రామ్ నాయక్, లావుడియా పల్లవి రాజు నాయక్, జర్నలిస్ట్ , రిటైర్డ్ హెడ్మాస్టర్ కోర్ర విమల జట్ మాల్ , వనిత రవినాథ్, భూక్య భద్రమ్మ లచ్చి రామ్ నాయక్ ,కళ్యాణ్, మౌనిక మురళి, మనస రవి, గౌతమి ,సునిధి విక్రమ్ కిట్టు, హరికృష్ణ, బాలకృష్ణ ,రాము ,రామ్ కుమార్, రవీందర్ నాయక్, శ్యామల్ నాయక్, లత వెంకటేష్, రామ్ కుమార్, కలియా బాయి సక్రు నాయక్, శారద రామ్ ధన్ ,యమునా, జమున, డాక్టర్ భోజ నాయక్, ప్రధానోపాధ్యాయులు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు విద్యార్థిని విద్యార్థులు బంధుమిత్రులు మొదలైన వారు పాల్గొని ఉద్యోగ విరమణ పొందిన యామిని బాయి నారాయణ సింగ్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి పూలమాల బొకేలు శాలువతో సన్మానించడం జరిగింది

## అక్రమ అరెస్టులతో మా ఉద్యమాన్ని ఆపలేరు సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు సిద్దు నాయక్



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లంబాడీలకు, ఆదివాసులకు మధ్య జరుగుతున్న ఎస్టీ రిజర్వేషన్ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఇల్లు ముట్టడికి తెలంగాణ గిరిజన సంఘాలన్నీ పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో లిసేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు భూక్య సిద్దు నాయక్లి గారిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లంబాడీలను మరియు ఆదివాసుల మధ్య చిచ్చుపెట్టి కొంతమంది తమ స్వార్థ రాజకీయాల కోసం అమాయక గిరిజనుల మధ్య వైరం పెంచుతున్నారని, తమకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో దాదాపు 25 సంవత్సరాల పాటు అనేక నష్టాలు జరిగి 1976లో ఏరియా రిమూవల్ యాక్ట్ ప్రకారం రాజ్యాంగబద్ధంగా ఎస్టిలో చేర్చారని అది తెలియక కొంతమంది అమాయకులైన ఆదివాసి మిత్రులను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఇకనైనా వారు ఆ తీరును మార్చుకొని నిజ నిజాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఏం పట్టనంటూ ఉంటున్న ఈ ప్రభుత్వంపై మా పోరాటం ఆగదని ఈ వివాదాన్ని ప్రభుత్వం జోక్యం చేసుకొని పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ ప్రభుత్వాన్ని కూలగొడతామని హెచ్చరించారు.

# 57 లక్షల రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## -నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి - ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చేరు: సెప్టెంబర్ 23 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 125 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 57 లక్షల 74 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోతులు కుక్కల బారి నుండి ప్రజలను రక్షించాలి

## కోతులు కుక్కల సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్న అధికారులు: సిపిఐ డిమాండ్



**నివాస్ న్యూస్ కొత్తగూడెం (అర్బన్)**

కోతులు, కుక్కల భారీ నుండి ప్రజలను కాపాడాలని ఈ సమస్యలను పరిష్కరించడంలో కార్పొరేషన్ అధికారులు విఫ్లమవుతున్నారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు భూక్య శ్రీనివాస్ లు విమర్శించారు. మంగళవారం స్థానిక వనం దాస్ గడ్డలో కోతులు కుక్కల సమస్యలపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ రామవరం ప్రాంతంలో కోతులు, కుక్కలు మనుషులపై దాడి చేసి గాయాలపాలు చేస్తున్నాయని, ప్రజలు భయాందోళన చెబుతున్నారని వారు ఆవేదన చెందారు. కోతులు ఇండ్లలో జొరబడి ఇంట్లోని వస్తువులను కిరాణా సరుకులను చిందరవందర చేస్తూ, ఇంటిపైకి ఎక్కి రేకులు పడగొడుతున్నాయని అన్నారు. గత 4 రోజుల క్రితం ఒక మున్సిపల్ ఉద్యోగిపై కోతులు దాడి చేసి నా మున్సిపల్ అధికారులకు చలనం లేదని తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి కొత్తగూడెం మున్సిపాలిటీలో ఉన్న కోతులు, కుక్కల నివారణ కోసం చర్యలు తీసుకొని ప్రజలను కాపాడాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. కోతులు కుక్కల సమస్యలపై మున్సిపాలిటీపై దశల వారి ఆందోళనకు సమావేశం తీర్మానం చేశారు .ఈ సమావేశంలో ఉన్నదాసు గడ్డ శాఖ వన్ సహాయ కార్యదర్శి తోగరు నరేంద్ర కుమార్, శాఖ టు కార్యదర్శి ఎస్కే జలీల్, సీనియర్ నాయకులు ఆది మల్లయ్య, సూరి మేని రామారావు ,కడారి మల్లేష్, శంకర్, నాగోల్ మీరా, అలిమ్, రమేష్, వెంకన్న,కృషీద్, పాష తదితరులు పాల్గొన్నారు.


# 1209వ మొక్క నాటిన ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్



**నివాస్ న్యూస్ భద్రాది**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి అత్యంత ప్రీతిపదమైన కదంబ పుష్పంను గుర్తు చేసుకుంటూ, వాక్ ఫర్ ట్రీస్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ కదంబ మొక్కలను నాటే కార్యక్రమం కొనసాగుతోంది. పర్యావరణ పరిరక్షణలో తన వంతు కృషి చేస్తూ,గత మూడు సంవత్సరాలుగా ప్రతిరోజూ ఒక మొక్క నాటే ఆచరణను కొనసాగిస్తున్న ప్రకృతి ప్రేమికుడు చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్ మంగళవారం సీడ్ మ్యాన్ ఆఫ్ ఇండియా హరినాథ్ తో కలిసి 1209వ మొక్కగా కదంబ మొక్కను డివైడర్ మధ్యలో నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పద్మశ్రీ వనజీవి రామయ్య ఆశయాలను సాకారం చేసేందుకు,మొక్కల వెంకటయ్య సూచనలు పాటిస్తూ,పర్యావరణ పరిరక్షణ కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తాను" అని తెలిపారు.

# ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఔషధ మొక్కల బహుమానం




**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం: ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని,జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణం కూలీలైన్ జి.ఆర్.బస్తి మస్జిద్ రోడ్‌లో 10వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా మంగళవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయుర్వేద వైద్యులు, సిబ్బందికి ప్రకృతి హరిత దీక్షురాలు నైనిక రజువా,మన్ కీ బాత్లో ప్రధాని ప్రశంసలందుకున్న మొక్కల రాజశేఖర్ సహకారంతో ఔషధ మొక్కలను బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రకృతిని సంరక్షించడం, ఔషధ మొక్కలను పెంపొందించడం మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది" అని సందేశమిచ్చారు. చిన్నారి నైనిక రజువా చేపడుతున్న ప్రకృతి సేవా కార్యక్రమాలను ఆయుర్వేద వైద్యులు మరియు పలువురు ప్రశంసించారు.

# యూరియా సరఫరా చేయాలని రైతుల రాస్తారోకో



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నందు యూరియా సరఫరా కేంద్రం వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి ప్రభుత్వ వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై సిపిఎం,రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేపట్టారు. రైతులందరికీ సరిపడా యూరియా వెంటనే సరఫరా చేయాలని,లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వాంకుడోత్ కోబల్ నాయకులు ధరావత్ వెంకన్న నునావత్ విజయ్ కుమార్ భూక్య బాలకిషన్ భూక్య హుస్సేన్ మన ఆవత్ రమేష్ బుక్య వెంకన్న అజ్మీర కుమార్ ధరావత్ రమేష్ బాబురావు అజ్మీర అమ్మి భాను కేసులు అజ్మీరా భారతి ధరావత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# అమరావతి మునిగిందన్నాడు. సస్పెండ్ అయ్యాడు

## తిరుపతి జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ సుభాష్ పై వేటు



**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

రాజధాని అమరావతి వరదల్లో మునిగిపోయిందంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన కారణంగా తిరుపతి జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ సుభాష్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అమరావతిలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురైనట్టుగా ఫొటోలతో సహా సుభాష్ పోస్టులు పెట్టడంతో ప్రభుత్వం వివరణ కోరింది. అది తన వ్యక్తిగత అభిప్రాయమని ఆయన బదులిచ్చారు. అయితే ఆయన వివరణతో సంతృప్తి చెందని ప్రభుత్వం సుభాష్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం. ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో ఉన్నప్పుడు వ్యక్తిగత అభిప్రాయాలు వ్యక్తం చేయడంపై ఆంక్షలు ఉంటాయని, వాటిని ఉల్లంఘించినందుకే ఈ చర్యలు తీసుకున్నారని అధికారులు వెల్లడించారు. ఈ ఘటన ప్రస్తుతం ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది.

# మహిళలకు నెలకు రూ.2,500.. ఎప్పుడంటే?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

తెలంగాణలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే 'మహాలక్ష్మి పథకం' ప్రారంభం అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిన్నాయి. సర్పంచ్ ఎన్నికలకు ముందే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ పథకంలో భాగంగా.. 18 ఏళ్లు నిండిన, 55 ఏళ్ల లోపు, పింఛను పొందని తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలకు ఏటా రూ.30,000 అందుతాయి. రాష్ట్రంలో త్వరలో సర్పంచ్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలకు ముందే ఈ పథకాన్ని అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని పొందాలని చూస్తున్నట్లు సమాచారం.

మొదటి పేజీ తరువాయి

# నాలుగు రోజుల్లోనే నోటిఫికేషన్

అలాగే వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోబీ సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవోబీ ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా కలెక్టర్లుబీ జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్లు ఖరారు చేయనున్నారు.

నేడు సీల్డ్ కవర్లో రిజర్వేషన్లు

స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల వ్యవహారంపై సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఆయా జిల్లాల కలెక్టర్ కార్యాలయాల్లో ముమ్మర కసరత్తు జరిగింది. ప్రత్యేక కమిషన్ నివేదికలతో పాటు ఆయా జిల్లాలు, గ్రామాల వారీగా ఉన్న జనాభా వివరాలను ప్రభుత్వం కలెక్టర్లకు అందించింది. ఆ వివరాల ప్రకారమే వార్డు సభ్యుల నుంచి జడ్పీ ఛైర్‌పర్సన్ వరకు రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేస్తున్నారు. 12,760 గ్రామపంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీలు, 565 ఎంపీపీలు, 565 జడ్పీటీసీలు, 31 జడ్పీ చైర్‌పర్సన్ స్థానాలకు ఖరారు చేసిన రిజర్వేషన్ల వివరాలను సీల్డ్ కవర్‌లో ఉంచి మంగళవారం సాయంత్రానికి కలెక్టర్లు ప్రభుత్వానికి అందించనున్నారు.

# తిరుమల ప్రతిష్ఠకు కవచం నకిలీ వార్తలపై ఇక ఉక్కుపాదం

**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**




తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ప్రతిష్ఠను దెబ్బతీసేలా సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని తితిదే కార్యనిర్వహణాధికారి (ఈవో) అనిల్ కుమార్ సింఘాల్ హెచ్చరించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఇకపై తితిదేపై నకిలీ వార్తలు సృష్టించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

ప్రత్యేక నిఘా బృందం ఏర్పాటు

బ్రహ్మోత్సవాల సమయంలో సామాజిక మాధ్యమాల వినియోగం విపరీతంగా పెరుగుతుంది. దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు దుష్ప్రచారం చేసే ప్రమాదం ఉంది. ఈ ముప్పును ఎదుర్కొనేందుకు తితిదే పటిష్ఠమైన చర్యలు చేపట్టింది. తితిదే విజిలెన్స్ విభాగం, తిరుపతి పోలీసులు సంయుక్తంగా ఒక "ప్రత్యేక సామాజిక మాధ్యమ బృందాన్ని" ఏర్పాటు చేశారు. ఈ బృందం 24 గంటలూ సామాజిక మాధ్యమాలను పర్యవేక్షిస్తుంది. నకిలీ వార్తలను గుర్తించి, వాటిని వ్యాప్తి చేసే వారిపై దృష్టి సారిస్తుంది.

గత అనుభవాలతో కఠిన నిర్ణయం

గతంలో తితిదే అనేక దుష్ప్రచారాలను ఎదుర్కొంది. శ్రీవారి ఆభరణాల్లో ఒకటైన పింక్ డైమండ్ మాయమైందని జరిగిన ప్రచారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. విచారణలో ఆ ఆరోపణలు అవాస్తవమని తేలింది. అలాగే, తితిదే నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి మళ్లిస్తున్నారని, అన్యమత ప్రచారం జరుగుతోందని తరచూ పుకార్లు వ్యాపిస్తున్నాయి. శ్రీవారి దర్శనం, వసతి పేరుతో భక్తులను మోసగించే నకిలీ వెబ్సైట్ల బెడద కూడా తీవ్రంగా ఉంది. ఇలాంటి నిరాధార ఆరోపణలు, మోసాలు సంస్థ ప్రతిష్ఠకు తీవ్ర నష్టం కలిగించాయి. ఈ నేపథ్యంలోనే తితిదే ఇప్పుడు చట్టపరమైన చర్యలకు ఉపక్రమించింది.

చట్టపరమైన చర్యలు తథ్యం

తిరుమల పవిత్రతను దెబ్బతీయాలని చూస్తే కటకటాల వెనక్కి వెళ్లడం ఖాయమని తితిదే ఛైర్మన్ బి.ఆర్. నాయుడు తీవ్రంగా హెచ్చరించారు. అసత్య ప్రచారం చేసే వారిపై భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ), సమాచార సాంకేతిక చట్టం (ఐటి యాప్) కింద కేసులు నమోదు చేస్తారు. ప్రజా శాంతికి భంగం కలిగించడం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం వంటి అభియోగాలపై చర్యలు ఉంటాయి.

ఈ కొత్త విధానం ద్వారా తితిదే రెండు లక్ష్యాలను సాధించాలని చూస్తోంది. ఒకటి, దుష్ప్రచారం చేయాలనుకునే వారికి ఇదొక బలమైన హెచ్చరిక. రెండు, భక్తులకు సరైన, అధికారిక సమాచారం మాత్రమే చేరేలా చూడటం. తిరుమల పవిత్రతను కాపాడటంలో, భక్తులను మోసాల నుంచి రక్షించడంలో తితిదే రాజీపడబోదని ఈ చర్యలు స్పష్టం చేస్తున్నాయి.

# వీడు మనీషా దున్నపోత.బర్రె దూడపై అత్యాచారం కామాంధుడిని కొట్టిన యజమాని



**మెదక్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

చిన్నశంకరంపేట మండలం మీర్జాపల్లిలో ఆదివారం రాత్రి జరిగిన దారుణం వెలుగులోకి వచ్చింది. బీహార్‌కు చెందిన రోహిత్ అనే వ్యక్తి, సిద్దిరాములు అనే రైతుకు చెందిన పొలంలోని షెడ్డులో కట్టి ఉన్న ఏడాది వయస్సున్న బర్రె దూడపై అత్యాచారం చేశాడు. ఈ ఘటనను సీసీటీవీ కెమెరాల్లో చూసిన షాక్ అయిన షెడ్డు యజమాని సిద్దిరాములు....నిందితుడు రోహిత్‌ను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. అతని ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో విశేష ప్రతిభ కనబరుస్తున్న తెలంగాణ క్రీడాకారిణి గుగులోతు సౌమ్య



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి అభినందించారు. ఇటీవల అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య నుంచి ఉత్తమ క్రీడాకారిణి అవార్డు అందుకున్న సౌమ్య ముఖ్యమంత్రి ని జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి , తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి తో పాటు అధికారులు, తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ అలీ రఫాత్ , ప్రధాన కార్యదర్శి పాల్గొణ న్నారు.

# నూకల నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసినా

## మాజీ మంత్రి, శ్రీమతి సత్యవతి రాథోడ్





మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 2 3(నివాస్ న్యూస్) మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్. కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి,మాజీ మంత్రి, ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,నూకల అభినవ్ రెడ్డి,కుడితి మహేందర్ రెడ్డి, నాగూర్ల వెంకటేశ్వర్లు, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, కొంపెల్లి శ్రీధర్ రెడ్డి,కాలం రవీందర్ రెడ్డి, అంబరీష,ఐలి నరహరి గౌడ్, బోడ శ్రీను, అల్లూరి కిషోర్ వర్మ,నెహ్రూ నాయక్,అఫ్జల్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కొంపెల్లి వేణుగోపాల్ రెడ్డి, రామగాని లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైరల్ ఫీవర్ బారినపడ్డారు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23

పవన్ కళ్యాణ్ కి గత రెండు రోజులుగా జ్వరంతో ఇబ్బందిపడుతున్నారు. జ్వరంతోనే సోమవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు, అధికారులతో సమీక్షలు నిర్వహించారు. సోమవారం రాత్రి నుంచి జ్వరం తీవ్రత పెరిగింది. ఈ క్రమంలో వైద్యులు పరీక్షలు చేసి చికిత్స అందిస్తున్నారు. విశ్రాంతి అవసరమని సూచించారు. జ్వరంతో ఇబ్బందిపడుతూనే శాఖాపరమైన విషయాలపై అధికారులతో టెలీ కాన్ఫరెన్సులు నిర్వహించారు

# ఏపీ శాసనమండలిలో అధికార, విపక్ష సభ్యుల వాగ్వాదం




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23

వరుదు కళ్యాణిని ఉద్దేశించి లోకేష్ వ్యాఖ్యలు సరికాదన్న బొత్స ఆ వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగించాలని బొత్స డిమాండ్ తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదన్న మంత్రి లోకేష్ తాను మాట్లాడినప్పుడు బొత్స సభలో లేరన్న మంత్రి లోకేష్ మహిళల గురించి మీరు కూడా మాట్లాడతారా అంటూ లోకేష్ ఆగ్రహం మహిళలను తిడితే ఆనందపడే వ్యక్తులం మేం కాదు: మంత్రి లోకేష్

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై క్లారిటీ



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై మంత్రి నారా లోకేశ్ క్లారిటీ ఇచ్చారు. ప్లాంటు ప్రైవేటీకరించే ప్రణాళిక ఏదీ లేదని, కర్మాగారం పునరుద్ధరణ కోసం కేంద్రం రూ.11,440 కోట్ల భారీ ప్యాకేజీని ప్రకటించిందని గుర్తుచేశారు. ప్లాంట్ తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని, త్వరలోనే ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. వాస్తవాలను తెలుసుకోకుండా వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారన్నారు.

# నూకల నరేష్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణకు హాజరైన

## తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోతు నెహ్రూ నాయక్



మహబూబా జిల్లా సెప్టెంబర్ 23 (నివాస్ న్యూస్) మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం స్నేహాయూత్ అధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల అభినవ్ రెడ్డి ఆహ్వానం మేరకు ఏరువాక స్మృతివనంలో స్వర్గీయ నూకల నరేష్ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా మరిపెడ మండలం పురుషోత్తమ గూడెంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో హాజరైన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్.అనంతరం నూకల నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.నెహ్రూ నాయక్ వెంటా కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు,నెహ్రూ నాయక్ అభిమానులు,సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ప్రాణాలు తీసిన అక్రమసంబంధం

**ప్రియుడి ఇంట్లో ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య**
**మహిళ తన ఇంట్లో ఉందని తెలిస్తే పరువు**
**పోతుందని భయపడి సహాయం కోసం ఎవరిని పిలవని యువకుడు**



హైదరాబాద్ నాగోల్ పరిధిలో నివాసముంటున్న బానోత్ అనిల్ నాయక్(24) అనే యువకుడితో పరిచయం ఏర్పడి, తనతో గడిపేందుకు నాగోల్ వచ్చిన మహబూబాబాద్ జిల్లా రెడ్యాల గ్రామానికి చెందిన మహిళ(38) తన కుమారుడు(3)కి చికిత్స చేయిస్తానని చెప్పి వచ్చి, రెండు రోజులు యువకుడి ఇంట్లోనే ఉన్న మహిళ కూరగాయలకు వెళ్లి వచ్చేసరికి బాత్రూములో హ్యాంగర్‌కు చీరతో ఉరివేసుకుంటున్న మహిళను చూసి షాకైన అనిల్ చుట్టుపక్కన వారిని సహాయం కోసం పిలిస్తే పరువు పోతుందని, తానే తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లేసరికి తుదిశ్వాస విడిచిన మహిళ భయంతో చేయి కోసుకొని ఆత్మహత్య చేసుకుందామని అనుకోగా, ఎదురుగా ఏడుస్తున్న మూడేళ్ల చిన్నారిని చూసి చేతికి గుడ్డ కట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనిల్ నాగోల్ చేరుకుని అనిల్‌ను కఠినంగా శిక్షించాలని పోలీసులను డిమాండ్ చేసిన మహిళ బంధువులు, కుటుంబ సభ్యులు

# రేషన్ డీలర్లకు కమీషన్లు పెండింగ్‌కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై హరీశ్ రావు ఫైర్



హైదరాబాద్ నివాస్ న్యూ సెప్టెంబర్ 23

హైదరాబాద్ రేషన్ డీలర్ల కమీషన్ చెల్లించకపోవడం పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని నివాసంలో హరీశ్ రావును కలిసిన రేషన్ డీలర్లు తమ గోడు వెళ్లబోసుకున్నారు.బి ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరక్ష్య వైఖరిపై ధ్వజమెత్తారు. నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్‌డీలర్లకు.. కాంగ్రెస్, బిజేపీ ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమీషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణం. అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5 వేల గౌరవ వేతనంతో పాటు కమీషన్ పెంపు చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది..అని హరీశ్ రావు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో (08.08.2023) సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించాం. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమీషన్ ను 900 నుంచి 1400 రూపాయలకు పెంచినం. ప్రభుత్వంపై 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు 200 రూపాయలుగా ఉన్న కమీషన్ ను, 1400 రూపాయలకు పెంచినం. 17వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపినం. కమీషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్షిప్ మంజూరు చేసినం. రేషన్ డీలర్షిప్ వయో పరిమితిని 40 నుంచి 50ఏళ్లకు పెంచినం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నది. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమీషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమీషన్ ను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు 5వేల గౌరవ వేతనం, కమీషన్ పెంపు ప్రకటించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం..అని హరీశ్ రావు పేర్కొన్నారు.

# వైసీపీ హయాంలోనే రూ.4వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మంత్రి లోకేశ

**ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై శాసనమండలిలో వాడివేడి చర్చ**
**గత ప్రభుత్వం రూ.4000 కోట్ల బకాయిలు పెట్టిందన్న మంత్రి లోకేశ్**
**వైసీపీ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన మండలి ఛైర్మన్**
**కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.1200 కోట్లు విడుదల చేశామని వెల్లడి**
**మిగిలిన బకాయిలు 3 నెలల్లో చెల్లిస్తామని హామీ**



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై ఏపీ శాసనమండలిలో వాడివేడి చర్చ జరిగింది. గత వైసీపీ ప్రభుత్వం ఏకంగా రూ.4,000 కోట్లు బకాయి పెట్టి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మాట్లాడుతోందని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ కోరుతూ వైసీపీ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని ఛైర్మన్ తిరస్కరించడంతో సభలో గందరగోళం మొదలైంది.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... వైసీపీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.4,000 కోట్లకు చేరాయి. కోవిడ్ సమయంలో రూ.644 కోట్లు, ఆర్టీఎఫ్ కింద రూ.3,000 కోట్లు, ఎంటీఎఫ్ కింద మరో రూ.895 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. ఇంత భారీ మొత్తంలో బకాయిలు పెట్టిన మీరు ఇప్పుడు ఎలా మాట్లాడతారు?" అని నిలదీశారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024-25 సంవత్సరానికి గాను ఇప్పటికే రూ.1,200 కోట్లు విడుదల చేసిందని, మిగిలిన రూ.1,400 కోట్ల బకాయిలను రాబోయే మూడు నెలల్లోగా చెల్లిస్తామని స్పష్టం చేశారు.

ఈ అంశంపై చర్చకు పట్టుబట్టిన వైసీపీ మండలి పక్ష నేత బొత్స సత్యనారాయణపై లోకేశ్ విరుచుకుపడ్డారు. బీఏసీ సమావేశంలో ఈ అంశాన్ని ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. తమ డొల్లతనం బయటపడుతుందనే భయంతోనే అక్కడ ఈ విషయం లేవనెత్తలేదని ఆరోపించారు. విద్యా రంగంపై ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. గతంలో విద్యా రంగంపై చర్చ జరుగుతుంటే బొత్స సహా ఇతర వైసీపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో సుమారు 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, దీనిపైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని, సరైన ఫార్మాట్‌లో రావాలని సూచించారు.

ఈ క్రమంలో బొత్స స్పందిస్తూ, సభలో పరుషపదాలు వాడొద్దని సూచించారు. దీనికి లోకేశ్ బదులిస్తూ.. తాను ఎవరినీ అగౌరవపరచలేదని, "బొత్స గారు" అనే సంబోధించానని స్పష్టం చేశారు. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని, తాను వాడిన పరుషపదజాలం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. తాను అందరినీ గౌరవిస్తానని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# గోల్కొండ సందర్శనకు రోప్ వే!

హైదరాబాద్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 23 హైదరాబాదులోనే మొట్టమొదటి రోప్ వే నిర్మాణానికి నగరాభివృద్ధి సంస్థ శ్రీకారం చుట్టింది, చారిత్రక నగరంలో పర్యా టకులకు అహ్లాదకరమైన ఆకాశయాన సదుపాయాన్ని అందజేసేందుకు గోల్కొండ కోట నుంచి టూంబ్స్ వరకు దాదాపు 1.5 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు.

పర్యాటకులు గోల్కొండ కోటను చూశాక రోప్‌వే ద్వారా టూంబ్స్‌కు, అక్కడ నుంచి కోటకు సులభంగా చేరుకోవచ్చు. ఈ రోప్‌వే పీపీపీ భాగస్వా మ్యంలో ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టుకు అయ్యే ఖరీదుతో పాటు సామర్థ్యం వంటి అంశాల అధ్యయనం కోసం నైట్‌ఫ్రాంక్ సంస్థను కన్సల్టెన్సీగా హెచ్ఎండీఏ ఎంపిక చేసింది. హెచ్ఎం డీఏ గతంలో టెండర్లు ఆహ్వానించగా నైట్‌ఫ్రాంక్ సహా రైట్స్, కేఅండ్‌జే కంపెనీలు ముందుకు వచ్చాయి.

వాటిలో ఇప్పుడు నైట్‌ఫ్రాంక్ ఎంపికైంది. ఆ సంస్థ 3 నెలల్లో నివేదిక ఇస్తుంది. దాని ఆధారంగా ప్రాజెక్టు నిర్మాణానికి ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా ఏదైనా కంపెనీని ఎంపిక చేస్తారు. రోప్‌వే



నిర్మాణం కోసం అంతర్జాతీయ స్థాయిలో అధ్యయనం జరగనుంది. గోల్కొండ నుంచి టూంబ్స్ మధ్య రక్షణ శాఖకు సంబంధించిన స్థలాలు సైతం ఉన్నాయి.

రోప్‌వే నిర్మాణానికి రైట్ ఆఫ్ వేను రూపొందించడం, కావలసిన వనరులపై కూడా అధ్యయనం చేస్తారు. భారత్‌లో ఇప్పటికే మనాలితో పాటు గ్యాంగ్టక్, నలందా, డార్జి లింగ్, ఉదయ్ పూర్, సిమ్లా వంటి పలు ప్రాంతాల్లో రోప్ వేలు ఉన్నాయి.

గోల్కొడ కోటను ప్రతిరోజు దాదాపు 10,000 మంది పర్యాటకులు సందర్శిస్తు న్నారు. కోట నుంచి టూంబ్స్ వరకు రోప్‌వే పూర్తయితేకేవలం 10 నిమిషాల్లో అక్కడికి చేరుకోవచ్చు. ఈ ప్రాజెక్టు నిర్మాణ కోసం రూ.100 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసింది తెలంగాణ సర్కార్.

# గూగుల్ క్లౌడ్‌తో అవగాహనా ఒప్పందం

గండేపల్లి : సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ గూగుల్ క్లౌడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో గూగుల్ క్లౌడ్ డిజిటల్ క్యాంపస్‌గా రాష్ట్రంలో తొలి యూనివర్సిటీగా ఆదిత్య నిలిచిందని ప్రో.ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి తెలిపారు. ఈ భాగస్వామ్యంతో ఆదిత్య యూనివర్సిటీ గూగుల్ క్లౌడ్ డిజిటల్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా గూగుల్ క్లౌడ్ సర్టిఫికేషన్లు, అకడమిక్ ప్రోగ్రామ్‌లు, అండర్‌గ్రాడ్యుయేట్ పాఠ్యక్రమాల్లో భాగం కానున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఇండిస్ట్రీ-లింక్డ్ ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధనా సహకారాలు వంటి అవకాశాలు కల్పించబడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా గూగుల్ క్లౌడ్ రీజినల్ హెడ్ శ్రీసిద్ధార్థ దల్వాడి, హెనోటిక్ గ్రూప్ వ్యవస్థాపకుడు, సిఇఒ బి.మల్లేశం పాల్గొన్నారు 'విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీకి తగినట్లుగా, పరిశ్రమలకు సిద్ధం చేయడంపై దృష్టి సారించినట్లు వైస్-చాన్సలర్ డాక్టర్ ఎం.బి.శ్రీనివాస్ అన్నారు. ఎలైట్ డిజిటల్ క్యాంపస్ ద్వారా ఎ1 ఆధారిత విద్యా వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో-చాన్సలర్లు డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఎస్.రమాశ్రీ ప్రో వైస్-చాన్సలర్లు డా. ఎ. రమేష్, డాక్టర్ రవి ధంగజాం, డాక్టర్ జి.సురేష్, కో.ఆర్డినేటర్ ఐటి విభాగం అధిపతి డాక్టర్ ఎం. రాజబాబు పాల్గొన్నారు.

# మేడారం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర సీతక్క మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

**ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు.**
**ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది.**
**పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు**
**సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది.**
**రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.**





**ములుగు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 27 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి. రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గార్లకు తెలంగాణ రాష్ట మంత్రి సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిరిసిల్ల రాజయ్య రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్, మహబూబాబాద్, వరంగల్ పార్లమెంటు సభ్యులు పోరిక బాలరాం నాయక్, డా. కడియం కావ్య , ఎమ్మెల్సీలు, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. హెలిపాడ్ నుండి కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో ముఖ్య మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. గిరిజన కొమ్ము కోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం గద్దెల వద్దకు సీఎం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి, శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మేడారంలో గిరిజన సంక్షేమ శాఖ, దేవాదాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలోరాష్ట్ర మంత్రులు, సీనియర్ అదికారులు, పూజారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు సీఎం తెలుసుకున్నారు. ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో పూజారులు, ఆదివాసీ సంఘాలు ఏకీభవించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ

వందరోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించానాని, ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం ఉందనీ అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశాం అని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములయిన వారి జన్మ ధన్యమవుతుందనీ తెలిపారు. ఇలాంటి అవకాశం ఈ జన్మకు దక్కిన వరం లాంటిది....ఆదాయం ఆశించి కాదు%ా% భక్తితో పనిచేయాలని సూచించారు. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా పనిచేయాలన్నారు. జంపన్న వాగులో నీటి నిల్వ ఉండేలా సాగునీటిపారుదల శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని, అవసరమైనచోట చెక్ డ్యామ్ లు నిర్మించాలని, రాబోయే వంద రోజులు సమ్మక్క సారలమ్మ మాలధారణ చేసినట్లుగా నిష్ఠతో పనిచేయాలన్నారు. నిధులు గ్రీన్ చానల్ లో విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. పనులు పూర్తి చేయించుకునే బాధ్యత మీపై ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక డెడికేటెడ్ టీమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా జాతరకు విచ్చేయు భక్తులకు మరింత సౌకర్య వంతంగా ప్రభుత్వ పక్షాన కల్పించాలనే ధ్యేయంతో, గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను పరిగణనలోకి తీసుకుని సమ్మక్క సారమ్మల గద్దెలు ప్రాంగణ మరియు పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు రాష్ట్ర ముఖ్య మంత్రి. రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకునే,

వారిని భాగస్వాములను చేస్తూ ఆలయ అభివృద్ధి ఉంటుందని సీఎం స్పష్టం చేశారు.

అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని, ఈ జాతర తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క సారలమ్మ తల్లులని, నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి అమ్మవార్లను సందర్శిస్తున్నాని, ఫిబ్రవరి 6, 2023 న ఈ గద్దమీద నుంచే పాదయాత్ర మొదలుపెట్టా నని, సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.

శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించి, శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం అని వివరించారు

సంప్రదాయానికి గౌరవం ఇవ్వాలనే ఆలోచనతో మీ అభిప్రాయాలు తీసుకునేందుకు ఇక్కడికి వచ్చాం అన్నారు. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం అన్నారు. ఇది డబ్బులతో కొలిచేది కాదు.. నమ్మకంతో కొలిచేదని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా అభివృద్ధి ఉండాలన్నారు.

మేడారం జాతర తెలంగాణ సాంస్కృతిక గొప్పతనాన్ని, గిరిజనుల పోరాట చరిత్రను ప్రతిబింబిస్తుందని, ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందేలా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

మేడారంలో శ్రీ సమ్మక్క-సారలమ్మ గద్దెలు మరియు ప్రాంగణ పునరుద్ధరణ పనుల డీజన్లను విడుదల చేశారు.

కేంద్ర ప్రభుత్వం కుంభమేళాకు వేలకోట్ల రూపాయలు కేటాయిస్తున్న నేపథ్యంలో మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించడానికి నిధులను కేటాయించే విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరా ఆలోచన చేయాలని అ ఒక గొప్ప దేవాలయమని, ఈ జాతరకు ఎన్నో ఏళ్ల చరిత్ర పోరాట ప్రతిమ రాచరిక మీద తిరుగుబాటు జెండా ఎగరేసిన సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హెూదా కల్పించాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉందని పేర్కొన

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆశయాలను అతిపెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళగా అభివృద్ధి సమ్మక్క సారమ్మ దగ్గర ప్రాంగణాన్ని పొడవుందించడం కోసం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు

అనంతరం మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్య, శాసన సభ్యులుడా. తెల్లం వెంకట రావు, బాలు నాయక్, కడియం శ్రీహరి, డా. మురళి నాయక్ , రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, వెడ్మా బొజ్జు, తెలంగాణ అటవి అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఏటూరు నాగారం ఎఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఓ వీరస్వామి, జిల్లా అధికారులు, పూజారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ దసరా నవరాత్రి ఉత్సవాలకు ఏ పి టి సి ప్రత్యేక ప్యాకేజీ




**విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశాం ఏ పి టి డి సి చైర్మన్ నూకసాని బాలాజీ. ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు హైదరాబాద్-విజయవాడ ప్రత్యేక టూర్ ప్యాకేజీ. ఇంద్రకీలాద్రి పైకి వెళ్లేందుకు 12 సీట్ల మినీ వాహనాలు వెళ్లేందుకు వీలుగా అనుమతించాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కోరాం: ఏ పి టి డి సి, చైర్మన్ ఈనెల 24 నుంచి 28 %ద% 30 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక బస్సులు. ఉ.5 గంటలకు మియాపూర్, 5.20 గంటలకు కేపీహెచ్‌బీ, 5.30కి కూకట్‌పల్లి.. 5.50 గంటలకు అమీర్‌పేట్, 5.55 గంటలకు బేగంపేట్.. 6.15 గంటలకు దిల్‌సుఖ్‌నగర్, 6.25 గంటలకు ఎల్బీనగర్ నుంచి ప్రత్యేక బస్సులు. సంప్రదించాల్సిన నెంబర్లు 77298 30011, 77298 20011లి.

# హెచ్-1బీ వీసా ఫీజుల వేళరెండు అమెరికా కంపెనీల్లో భారతీయులకు సీఈఓ పదవి





**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

హెచ్1బీ వీసాల (H-1B Visa Fee ) ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (Donald Trump) తీసుకున్న నిర్ణయం తెలిసిందే. ఈ పరిణామాల వేళ రెండు అమెరికా దిగ్గజ కంపెనీలు తమ సంస్థలకు సీఈఓలుగా ఇద్దరు భారతీయుల పేర్లను ప్రకటించాయి.

# మాయా బియ్యం (మ్యాజిక్ రైస్ )

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

స్టవ్ వెలిగించాల్సిన పనిలేదు. పొయ్యి మీద ఉండాల్సిన అవసరం కూడా లేదు. ఈ బియ్యాన్ని కేవలం నీళ్లలో వేసి కొంచెం సేపు పక్కన పెడితే చాలు. అన్నం రెడీ. ఇటువంటి మాయ బియ్యం గురించి మీరు ఎప్పుడైనా విన్నారా? అయితే అటువంటి బియ్యం గురించి ఇప్పుడు నేను చెప్తాను మీరు వినండి. ఆ బియ్యం పేరు బొకాసాలు. ఈ బియ్యాన్ని అస్సాం రాష్ట్రంలోని గిరిజన తెగ ప్రజలు ఎక్కువగా వాడుతుంటారు. సైనికులు కూడా వాడుతూ ఉంటారు. ఇటువంటి బియ్యం మాకు కూడా దొరికితే బాగుండు అనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం వినండి వివరాలు చెప్తాను. కరీంనగర్ జిల్లా శ్రీరాములు పల్లికి చెందినటువంటి శ్రీకాంత్ అనే రైతు అస్సాం తో పాటు తొమ్మిది రాష్ట్రాలు తిరిగి ఈ ధాన్యం గురించి తెలుసుకున్నాడు. అతడు ఇప్పుడు తన ఊరిలో ఈ ధాన్యాన్ని సాగు చేస్తున్నాడు. మన రాష్ట్రంలో ఉన్న అనేకమంది రైతులు అతని దగ్గరకు వెళ్లి, ఈ బొకాసాలు అనేటువంటి వరి ధాన్యం విత్తనాలు తెచ్చుకుంటున్నారు. ఈ బియ్యం వండుకోవడానికి స్టవ్ వెలిగించాల్సిన అవసరం లేదు. పొయ్యి మండించవలసిన అవసరం లేదు. ఈ బియ్యాన్ని చన్నీళ్లలో వేస్తే చల్లని అన్నం, వేడి నీళ్లలో వేస్తే వేడి అన్నం వెంటనే రెడీ అయిపోతుంది. ఇంకో కొసమెరుపేంటో తెలుసా అండి%ా%.. ఈ అన్నంలో కూర కూడా వేసుకోవలసిన అవసరం లేదు. వట్టి అన్నమే తినొచ్చు.




# బీఆర్ఎస్ కృషి వల్లే పామాయిల్ ఫ్యాక్టరీ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 23 సిద్దిపేట సిద్దిపేట జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కష్టపడింది బీఆర్ఎస్ అయితే.. దానిని ప్రారంభించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కత్తెర జేబులో పెట్టుకొని తిరుగుతున్నాడు' అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో కొత్తగా నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీని సోమవారం ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. అందరి దృష్టిలో అది ఫ్యాక్టరీ అయితే.. తన దృష్టిలో మాత్రం ఓ ఎమోషన్ అని, వేలాదిమంది రైతుల జీవితంలో మార్పు తీసుకొచ్చే ఫ్యాక్టరీ అని అన్నారు. నంగునూరు ప్రాంతంలో గతంలో కరువు తాండవించేదని, మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన సాగునీటి పనులు, కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల కారణంగా భూగర్భ జలాలు ఆరు మీటర్ల పెరిగాయన్నారు.




సిద్దిపేటలో ఆయిల్‌పామ్ సాగు చేద్దామని ప్రయత్నం చేసిన మొదట్లో.. గాలిలో తేమశాతం తక్కువ ఉండడంతో ఇక్కడ ఆ పంట సాగు కష్టమని తేల్చారని గుర్తు చేశారు. తర్వాత అనంతగిరి రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌తో పాటు చెరువులు, చెక్ డ్యాముల్లో నీళ్లు నింపడంతో గాలిలో తేమ శాతం పెరగడం వల్ల ఆయిల్‌పామ్ సాగు చేసుకోవచ్చని 2021లో ప్రకటించారని చెప్పారు.

ఆయిల్‌పామ్ సాగు కారణంగా రైతులకు ప్రతి నెల ఆదాయం వస్తుందన్నారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారని, జిల్లాకో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్ ఉన్నారు. అనంతరం నాగరాజుపల్లెకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

# ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు మృతి!

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 23 ఛత్తీస్‌గఢ్ కేంద్రకమిటీ నాయకులు నేలకొరుగుతున్నారు. సాయుధ దళాలు చెల్లాచెదురవుతున్నాయి. దట్టమైన అడవుల్ని భద్రతాదళాలు జల్లెడ పడుతున్నాయి. వార్ వన్‌సైడ్ అన్నట్లుంది మావోయిస్టుల ఏరివేత. చూస్తుంటే డెడ్‌లైన్ కంటే ముందే ఆపరేషన్ కంప్లీట్ చేసేలా ఉంది కేంద్ర హెూంశాఖ. ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ తుపాకులు గర్జించాయి.నారాయణ్‌పూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు కేంద్రకమిటీ సభ్యులు హతమయ్యారు. కడారి సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోసా, కట్టా రామచంద్రా రెడ్డి అలియాస్ వికల్ప్ ఎన్‌కౌంటర్‌తో మావోయిస్టులకు మరో గట్టి దెబ్బ తగిలింది.మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఎన్‌కౌంటర్ తర్వాత రెట్టించిన ఉత్సాహంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేస్తున్నాయి. పక్కా సమాచారంతో మావోయిస్టులను రౌండప్ చేస్తున్నాయి. మావోయిస్టుల ఏరివేతపై సంచలన ట్వీట్ చేశారు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా అగ్రనాయకులను ఏరివేశామని.. మిగతా వాళ్లని కూడా అంతం చేస్తామని ప్రకటించారు. 2026 మార్చి 31. దేశాన్ని మావోయిస్టు రహితంగా మార్చేందుకు కేంద్ర హెూంశాఖ పెట్టుకున్న డెడ్‌లైన్ ఇది. కానీ ఈలోపే ఆ పని పూర్తిచేస్తాం అన్నట్లుంది భద్రతా బలగాల దూకుడు. ఆపరేషన్ కగార్‌తో పాటు ఇటీవల కర్రెగుట్టల్లో కూంబింగ్‌తో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. చర్చలకు సిద్ధమని మావోయిస్టులు అంటున్నా.. అందుకు సిద్ధంగా లేమని సంకేతాలిస్తోంది కేంద్రం. అన్ని వైపులనుంచి దిగ్బంధించి మావోయిస్టులను సమూలంగా ఏరివేయాలన్న లక్ష్యంతో ఉంది.

మావోయిస్టులతో చర్చించాలని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలతో పాటు, నక్సల్స్ సానుభూతిపరులు డిమాండ్ చేస్తున్నారు.



కానీ కేంద్రం దానికి సిద్ధంగా లేదని అమిత్‌షా ట్వీట్‌తో తేలిపోయింది. చర్చల ప్రతిపాదనని కేంద్రం కనీసం పట్టించుకోవడం లేదంటున్నారు పౌరహక్కుల నేతలు.మావోయిస్టు కేంద్ర నాయకత్వంపై కేంద్ర బలగాలు గురిపెట్టాయి. వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు సెంట్రల్ కమిటీ దాదాపు ఖాళీ అయింది. ఆపరేషన్ కగార్ మొదలు పెట్టిన తర్వాత ఇప్పటిదాకా మావోయిస్టు కేంద్ర కమిటీలో 11 మంది కీలక నేతలు ప్రాణాలు కోల్పోయారు. దీంతో సెంట్రల్ కమిటీలో ఇప్పుడు మిగిలింది ఇక ఏడుగురే. అందుకే ఊపిరిపీల్చుకునే అవకాశం ఇవ్వకుండా ముప్పేటదాడి చేస్తున్నాయి భద్రతా బలగాలు.తీవ్ర నిర్బంధ పరిస్థితులతో మావోయిస్టులు ఇటీవల బేషరతుగా కాల్పుల విరమణకు అంగీకరించడం ఉద్యమ చరిత్రలోనే కీలక పరిణామం. పార్టీ అధికార ప్రతినిధి అభయ్ రాసిన ఆ లేఖతో మావోయిస్టులు ఆత్మరక్షణలో పడ్డట్లు అర్ధమవుతోంది. అయితే లొంగుబాటు తప్ప మావోయిస్టులకు మరోమార్గం లేదంటున్న కేంద్రం.. ఈ ప్రకటనపై స్పందించలేదు. ఏమాత్రం వెసులుబాటు ఇచ్చినా ఆపరేషన్ సైడ్‌ట్రాక్ పడుతుందనే ఆలోచనతో ఉంది కేంద్రం. 2014 నుంచి దేశవ్యాప్తంగా 1700మంది మావోయిస్టులు హతమయ్యారు. 345 మంది మావోయిస్టు నాయకులు ఎన్‌కౌంటర్లలో ప్రాణాలు కోల్పోయారు. కేంద్రం పెట్టుకున్న డెడ్‌లైన్ లోపు ఇంకెన్ని ఎన్‌కౌంటర్లు జరుగుతాయో, మరెన్ని ప్రాణాలు గాల్లో కలుస్తాయో అంచనాలకు అందడం లేదు.మావోయిస్ట్ అగ్రనేతల వరుస ఎన్‌కౌంటర్ల వెనక సంచలన విషయాలు బయటికొస్తున్నాయి. మావోయిస్ట్ పార్టీ వరుసగా అగ్రనేతలను కోల్పోవడానికి కోవర్ట్ ఆపరేషనే కారణంగా తెలుస్తోంది. నాలుగు నెలలక్రితం మొదలైన కోవర్ట్ ఆపరేషన్‌లో మొదట హతమైంది నంబాల కేశవరావు. అప్పటి మావోయిస్ట్ సుప్రీం కమాండర్, మావోయిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాలను కోవర్ట్ ఆపరేషన్‌తోనే అంతమొందించాయి బలగాలు. నంబాల కేశవరావు వ్యూహం విఫలమవడంతో ఈ కోవర్ట్ ఆపరేషన్ మొదలైంది. తన దగ్గర పనిచేసే ఐదుగురు మావోయిస్టులను ఛత్తీస్‌గఢ్ పోలీస్ డి ఆర్ జి లో చేర్పించారు నంబాల కేశవరావు. అయితే, కొద్దిరోజులకే నంబాల దగ్గర పనిచేసే ఇద్దరు మావోయిస్టులు.. పోలీసుల ముందు లొంగిపోవడంతో సీన్ రివర్సైంది. ఆ ఇద్దరు మావోయిస్టులు ఇచ్చిన సమాచారంతోనే నంబాల ప్లాన్‌ను కనిపెట్టారు ఛత్తీస్‌గఢ్ పోలీసులు.పోలీసుల ముసుగులో ఉన్న ఐదుగురు మావోయిస్టులను ట్రేస్ చేశారు డి ఆర్ జి అధికారులు. ఆ ఐదుగురు మావోయిస్ట్ పోలీసులు ఇచ్చిన సమాచారంతోనే మొదట నంబాల ఎన్‌కౌంటర్ జరిగింది. నంబాల కేశవరావు కదిలికలను పక్కాగా కనిపెట్టి ఒకేరోజు 27మంది మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేశారు పోలీసులు. ఆ ఐదుగురు మావోయిస్ట్ పోలీసులు ఇచ్చిన సమాచారంతోనే మిగతా అగ్రనేతల వరుస ఎన్‌కౌంటర్లు జరిగాయి. నిన్న జరిగిన కడారి సత్యనారాయణరెడ్డి, కట్టా రామచంద్రారెడ్డి ఎన్‌కౌంటర్ కూడా కోవర్ట్ ఆపరేషన్‌తోనే జరిగింది. వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు కేంద్ర కమిటీ దాదాపుగా ఖాళీ అయ్యింది.

## దాశరధి రంగాచార్య సతీమణి కమల కన్నుమూత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

సుప్రసిద్ధ రచయిత, జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డాక్టర్ దాశరధి రంగాచార్య సతీమణి దాశరధి కమల ఈరోజు ఉదయం ఆరు గంటలకు స్వర్గస్తులయ్యారు. దాశరధి రంగాచార్య సాహితీ ప్రస్థానంలో కమల కీలక పాత్ర పోషించారు. ఆయన రచనలకు వెన్నెముకగా నిలిచారని సాహిత్య లోకం గుర్తుచేసుకుంటోంది. దాశరధి కమల ఆత్మకు శాంతి చేకూరాలని అనేకమంది రచయితలు, సాహితీ అభిమానులు కోరుకున్నారు. ఆమె మరణం సాహిత్య లోకానికి తీరని లోటని పలువురు వ్యాఖ్యానించారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు దసరా బోనస్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

సీఎం రేవంత్ రెడ్డి, సర్కార్ ఆర్టీసీ ఉద్యోగులకు తీపి కబురు తెలిపింది,దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు అడ్వాన్స్ ఇవ్వాలని యాజమాన్యం నిర్ణయించింది,డ్రైవర్లతో పాటు కండక్టర్లు, సూపర్ వైజర్లు, శ్రామిక్‌లకు ఇవ్వనున్నారు. వారి నెల జీతం ఆధారంగా అడ్వాన్స్ అందనుంది. ఈ అడ్వాన్స్‌ను తిరిగి వారి వేతనం నుంచి నెలకు కొంత చొప్పున యాజమాన్యం కట్ చేయనుంది,ఈ మేరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఇప్పటికే ఆర్టీసీ ఉన్నతాధి కారులతో భేటీ అయి నిర్ణయం తీసుకున్నారు. అడ్వాన్స్‌ను ఉద్యోగులకు ఇవ్వాలంటూ సంబంధిత అధికారులకు సజ్జనార్ సూచించారు.కాగా, దసరా పండగ నేపథ్యంలో ఉద్యోగులకు బోనస్ ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగ సంఘం కొన్ని రోజులుగా యాజమాన్యాన్ని కోరుతోంది. టీజీఆర్టీసీని లాభాల బాటలో నడిపించేందుకు తాము కృషి చేస్తున్నామని తెలిపారు.తెలంగాణలో మహాలక్ష్మి పథకాన్ని కూడా విజయవంతంగా అమలు చేసేందుకు తోడ్పాటు అందిస్తున్నామని చెప్పగా.. ఆర్టీసీ ఉద్యోగుల కోరిక మేరకు అడ్వాన్స్ ఇవ్వాలని యాజమాన్యం నిర్ణయం తీసుకుంది.

## అమ్మవారి ఆలయంలో అపచారం



**విజయవాడ న్యూస్ సెప్టెంబర్ 23**

ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో అపచారం జరిగింది. అంతరాలయానికి అతి సమీపంలో ముగ్గురు వ్యక్తులు చెప్పులతో ప్రవేశించారు. అయితే, అధికారులు, పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నప్పటికీ చెప్పులతో ఆలయంలోకి ఎలా ప్రవేశించారని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పవిత్రతను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## లేగ దూడ పై యువకుడి లైంగిక దాడి!



**మెదక్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**


నర మృగం చేసిన పనికి సర్వ సమాజం తలదించు కునేలా లైంగిక దాడికి పాల్పడ్డాడు, మానవత్వం మంటగలిసిపోతున్న మరో దారుణ ఘటన మెదక్ జిల్లాలో వెలుగులోకి వచ్చింది. పశువులపై జరుగుతున్న పైశాచిక దాడులు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఇటీవల వనపర్తి జిల్లాలో జరిగిన ఘటన మరువక ముందే, మెదక్ జిల్లాలో ఓ యువకుడు గేదె దూడపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ దారుణం సీసీటీవీ కెమెరాలో రికార్డ్ కావడంతో నిందితుడి బండారం బయటపడింది.

మెదక్ జిల్లాలోని చిన్నశంకరంపేట మండలం మీర్జాపల్లి గ్రామానికి చెందిన రైతు సిద్ధిరాములు తన వ్యవసాయ క్షేత్రంలోని షెడ్డులో సోమవారం రాత్రి పశువులను కట్టేసి ఇంటికి వెళ్లారు. అదే ప్రాంతంలో పనిచేస్తున్న బీహార్ కు చెందిన రోహిత్ అనే యువకుడు, అర్ధరాత్రి సుమారు 10 గంటల సమ యంలో షెడ్డులోకి ప్రవేశించి ఏడాది వయసున్న గేదె దూడపై లైంగిక దాడికి పాల్పడ్డాడు.

అయితే, పశువుల పాకలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ద్వారా ఈ దారుణాన్ని రైతు సిద్ధి రాములు గమనించారు. వెంటనే అప్రమత్తమై అక్క డికి చేరుకుని నిందితుడు రోహిత్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఆగ్రహంతో అతడికి దేహశుద్ధి చేసి, అనంతరం పోలీసులకు అప్పగించారు.

రైతు ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడు రోహిత్ ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసారు. కాగా మూగ జీవాలపై ఇలాంటి పైశాచిక దాడులు జరగడం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగించింది.


## పిసి. ఘోష్ కమిషన్ రిపోర్టును క్వాష్ చేయాలని కోరిన హై కోర్టులో పిటిషన్ వేసిన సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

వివరణ ఇచ్చేందుకు తనకు 8b 8c నోటీసులు ఇవ్వలేదని పిటిషన్ లో తెలిపిన స్మితా సబర్వాల్ స్మిత సబర్వాల్ చర్యలను రిపోర్ట్ లో పేర్కొన్న పీసీ ఘోష్ కమిషన్ కాళేశ్వరం నిర్మాణాలపై స్మితా సబర్వాల్ రివ్యూ చేసిందన్న కమిషన్ బ్యారేజ్ లను సందర్శించిన పలు ఫోటోలను, సైతం రిపోర్ట్ లో పొందుపరిచిన కమిషన్ కొన్ని జిల్లాలు తిరిగి ఫీడ్బ్యాక్ ను ఎప్పటికప్పుడు అప్పటి సీఎంకు స్మిత సబర్వాల్ చేరవేసింది. సీఎం ఓ స్పెషల్ సెక్రటరీ హెూదాలో పలు సందర్భాల్లో స్మిత సబర్వాల్ మూడు బ్యారేజీలను సందర్శించింది. కాళేశ్వరం పై అడ్మినిస్ట్రేటివ్ అనుమతులు జారీ చేయడంలో స్మిత సబర్వాల్ కీలక పాత్ర. నిజనిజాలను క్యాబినెట్ ముందు పెట్టనందుకు స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలని కమిషన్ రిపోర్ట్.

## బ్యాంక్‌ల చైర్మన్లు, ఎండి లతో చంద్రబాబు సమావేశం.




**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

అమరావతిలో ప్రాంతీయ కార్యాలయాలు పెట్టాలని ఆహ్వానం. ఏపీప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని పిలుపు. కి వచ్చిన పెట్టుబడులను వివరించిన చంద్రబాబు. ఏపీలో చేపట్టిన పోర్టులు,ఎయిర్‌పోర్టులు, హార్బర్లు,నేషనల్ హైవేలు,క్వాంటం వ్యాలీ పురోగతిపై ప్రజెంటేషన్.

## నేటి నుండి తిరుమలలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు!

**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి,ఆలయం సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది, ధ్వజరోహణా నికి ముందు రోజు చేపట్టే అంకురార్పణను ఆలయ సన్నిధిలో సేనాధిపతి పర్యవేక్షణలో మంగళవారం రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు టీటీడీ ఈ ఏడాది ప్రత్యేకంగా 16 రకాల వంటకాలు పంపిణీ చేయనుంది.

వాహన సేవల కోసం మాడ వీధుల్లోని మూలల్లో వేచి ఉండే భక్తులకు 45 నిమిషాల వ్యవధిలో 35000 మందికి రీఫిల్లింగ్ ద్వారా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేసింది. మాడ వీధుల బయట ఉండేవారు వీక్షించేందుకు వీలుగా 36 ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసింది. సామాన్యులకు ఇబ్బంది లేకుండా ప్రివిలేజ్ దర్శనాలను రద్దు చేసింది.

ఈ నెల 24 నుంచి అక్టోబరు 2 వరకు జరగనున్న బ్రహ్మోత్సవా లకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.

భక్తులకు అందుబాటులో పలు రకాల సేవలు!:

బ్రహ్మోత్సవాలు జరిగే 9 రోజులూ శ్రీవారి ఆలయంలో రూ.3.5 కోట్ల విలువైన 60 టన్నుల పుష్పాలు ఉపయోగిస్తారు.

సాంస్కృతిక ప్రదర్శనల కోసం 29 రాష్ట్రాల నుంచి వచ్చిన 229 కళాబృందాలను రప్పించారు.3,500 మంది శ్రీవారి సేవకులను అందుబాటులో ఉంచారు.


కొండపైన ప్రతి 4 నిమిషాలకోసారి టీటీడీ, ప్రభుత్వ బస్సుల ద్వారా యాత్రికులను నిర్దేశిత ప్రాంతాలకు చేరవేస్తారు.నిఘా కోసం 3000 సీసీ కెమెరాలు అమర్చారు.



2000 మంది టీటీడీ సెక్యూరిటీ, 4,700 మంది పోలీసులు, 450 మంది సీనియర్ అధికారులతో భద్రతను కల్పిస్తున్నారు.


వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఉదయం 8 నుంచి రాత్రి 11 గంటల వరకూ అన్నప్రసాదం పంపిణీ చేస్తారు.రోజూ 8 లక్షల లడ్డూలను భక్తులకు అందుబాటులో ఉంచుతారు .ప్రతి 100 మీటర్లకు ఒకటి చొప్పున 10 సమాచార కేంద్రాలు ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న 10 వాహనాలకు ఇవి అదనం.

## తిరుమల శ్రీవారికి అష్టలక్ష్మీ చంద్రవంక కంఠి విరాళం



**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

తెలంగాణ ఎంపీకొండా విశ్వేశ్వర్ రెడ్డి రూ.60 లక్షల విలువైన 535 గ్రాముల అష్టలక్ష్మీ చంద్రవంక కంఠిని శ్రీ వేంకటేశ్వర స్వామివారికి మంగళవారం సమర్పించారు.



రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ మరియు అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి గారితో కలిసి ఆభరణాన్ని స్వీకరించారు..

## విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి లోకేష్

### ప్రభుత్వ తీర్మానానికి సంపూర్ణ మద్దతు తెలిపిన వైసిపి

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 23**

అమరావతిః అధికార, ప్రతిపక్ష సభ్యుల వాగ్బాణాలతో వాడివేడిగా సాగుతున్న శాసనమండలి సమావేశాల్లో మంగళవారం సంచలన పరిణామం చోటుచేసుకుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడినందుకు ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి కుమార స్వామిని అభినందించడంతో పాటు కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని సభ్యులను కోరారు. అయితే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వేగంగా అడుగులు పడుతున్నాయంటూ వైసీపీ సభ్యులు సభను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని, ఈ అంశంపై వందసార్లు చెప్పామని, అయినా వైసీపీ సభ్యులకు క్లారిటీ లేదని నిలదీశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందని వారే చెప్పి.. మళ్లీ సభను వారే తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రొడక్షన్ కెపాసిటీని దాదాపు 80శాతానికి తీసుకువచ్చాం. ఐదేళ్లలో వైసీపీ చేసిందేమీ లేదు. వైసీపీ హయాంలో ఉత్పత్తి సామర్థ్యం 48శాతానికి పడిపోయింది. 25వేల కోట్ల అప్పులు తేలాయి. మీరా మాట్లాడేది? సొంత కేసుల గురించి మేం ఢిల్లీ వెళ్లలేదు. కేంద్రాన్ని భయపెట్టాలని, మద్దతు ఉపసంహరించాలని అడుగుతున్నారు. దేశ ప్రయోజనాల కోసం మేం ఎన్డీయేకు బేషరతుగా మద్దతు ఇస్తున్నాం. కేంద్రంతో గొడవ పెట్టుకోం, మేం చర్చిస్తాం, మాట్లాడతాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. తాను ప్రవేశపెట్టిన తీర్మానానికి వైసీపీ సభ్యులు ఆమోదం తెలుపుతున్నారా, లేదా వ్యతిరేకిస్తున్నారా అని మంత్రి సూటిగా ప్రశ్నించారు.

ప్రభుత్వ తీర్మానానికి మద్దతు తెలిపిన వైసీపీ

మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన తీర్మానానికి వైసీపీ మద్దతు తెలిపింది. మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు ఎవరు ఏ ప్రయత్నం చేసినా వైసీపీ సహకరిస్తుంది. సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు.

వైసీపీ తీర్మానం అసందర్భంగా ఉంది

మండలిలో వైసీపీ పక్షనేత బొత్స సత్యనారాయణ ప్రవేశపెట్టిన తీర్మానం అసందర్భంగా ఉందని, ఇప్పటికే మంత్రి తాము ఏం చేస్తున్నామో స్పష్టంగా చెప్పారని అధికారపక్ష సభ్యులు అభిప్రాయపడ్డారు. మంత్రి లోకేష్ కలుగజేసుకుని..




అసలు విశాఖ స్టీల్ ప్లాంట్ లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదనే లేదు, ఇక ఉపసంహరణ ఎక్కడ? స్టీల్ ప్లాంట్ ను ఇప్పటికే రివైవ్ చేశాం. వైసీపీ తీసుకువచ్చిన తీర్మానం అసందర్భంగా ఉంది. ఆరు నెలల ముందు అయితే తీర్మానం రిలవెంట్ గా ఉండేది. ఆరు నెలల ముందు డ్రాఫ్ట్ చేసిన కాపీని ఇప్పుడు తీసుకువచ్చారు. ఇది ఇప్పటికే మేం చేసేశామన్నారు. దీనిపై బొత్స స్పందిస్తూ.. తమ తీర్మానాన్ని కూడా ఆమోదించాలని, లేదంటే డివిజన్ కోరాలన్నారు. దీనిపై మంత్రి పయ్యావుల కేశవ్ స్పందిస్తూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ పై మంత్రి తాము ఏం చేస్తున్నామో ఇప్పటికే స్పష్టంగా చెప్పారని, వైసీపీ తీర్మానాన్ని ఉపసంహరించుకుంటారా లేదా అనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.

ఉర్సా కంపెనీకి రూపాయికే ఎకరం భూమి కట్టబెట్టారని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తా

పరిశ్రమలకు విలువైన భూములు ధారాదత్తం చేస్తున్నారంటూ మండలిలో వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ చేసిన దుష్ప్రచారాన్ని మంత్రి లోకేషే సమర్థంగా తిప్పికొట్టారు. విశాఖలో ఉర్సా కంపెనీకి రూపాయికే ఎకరం భూమి కట్టబెట్టారని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. టీసీఎస్, కాగ్నిజెంట్ పరిశ్రమల ఏర్పాటుద్వారా ఒక్కో కంపెనీ 25వేల ఉద్యోగాలు కల్పిస్తుంది. రూ.15వేల కోట్ల ఎకనామిక్ యాక్టివిటీని క్రియేట్ అవుతుంది. ఈ రెండు కంపెనీలకు మాత్రమే రూపాయికు భూములు ఇచ్చాం. ఇక ఏ కంపెనీకి ఇవ్వలేదు. ఈ రెండు కంపెనీలకు భూములు ఇవ్వొచ్చా, ఇవ్వకూడదా బొత్స సత్యనారాయణ క్లారిటీ ఇవ్వాలన్నారు. తాము అధికారంలోకి వస్తే కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు కేటాయించిన భూములను రద్దు చేస్తామంటూ వైసీపీ బెదిరిస్తోందని, ఈ విషయాన్ని టీసీఎస్ అడుగుతోందని మంత్రి లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై బొత్స క్లారిటీ ఇవ్వాలన్నారు.